మోకిల ప్రశాంతం.. కొనసాగుతున్న 144సెక్షన్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలోని జన్వాడలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నట్లు నర్సింగి ఏసీపీ వెంకటరమణగౌడ్ వెల్లడించారు. రోడ్డు విస్తర్ణ విషయమై స్థానికంగా రెండు వర్గాల మధ్య తలెత్తిన వివాదం ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసిన విషయం తెలిసిందే. ఈ మేరకు మోకిల ఠాణా పరిధిలో 144సెక్షన్ విధిస్తూ సైబరాబాద్ సీపీ ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో గురువారం ఆ ప్రాంతంలోకి బయటి వ్యక్తులెవర్నీ అనుమతించలేదు. 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు గుమికూడకుండా చర్యలు తీసుకున్నారు. ముందు జాగ్రత చర్యగా స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక బలగాలను మోహరించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తున్నామని, ప్రస్తుతం అక్కడ ప్రశాంత వాతావరణం నెలకొన్నట్లు ఏసీపీ తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి

కడ్తాల్, ఫిబ్రవరి 15: నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా గురువారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి మరో రూ.30 లక్షలు మంజూరు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు మహేందర్, నర్సింహాగౌడ్, పరమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, దశరథంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐదేండ్లలోపు పిల్లలకు ఏ విటమిన్ సిరప్ తప్పనిసరి

కొత్తూరు, ఫిబ్రవరి 15: 9 నెలల నుంచి ఐదేండ్లలోపు పిల్లలు ఏ విటమిన్ సిరప్ తప్పనిసరిగా తీసుకోవాలని కొడిచెర్ల ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి అన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులకు ఎంపీటీసీ ఏ విటమిన్ సిరప్ తాపించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యలయంలో పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి గోపాల్, పంచాయతీ కార్యదర్శి నాగమణి, ఏఎన్ఎం నాగమణి, స్కూల్ టీచర్ ఇందిర పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు.. సేవాలాల్ మహరాజ్

షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- గిరిజనుల అభ్యున్నతికి ఎనలేని కృషి
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- జిల్లాలో ఘనంగా జయంతి

షాద్‌నగర్, ఫిబ్రవరి 15: నేటితరం ఉద్యమకారులు, నాయకులకు సంత్ సేవాలాల్ మహరాజ్ ఆదర్శనీయులని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలోని సేవాలాల్ మహారాజ్ ఆలయంలో నిర్వహించిన సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బంజార జాతి దైవం సేవాలాల్ అని కొనియాడారు. గిరిజనుల అభ్యున్నతికి ఆయన ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. అలాగే ఆలయ ఆవరణలో బంజార, లంబాడ సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేతో పాటు ప్రభుత్వ అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ నాయకులు మిట్టూనాయక్, మంగులాల్‌నాయక్, వాల్యానాయక్, గోపాల్‌నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీనూనాయక్, రఘు, శంకర్‌నాయక్, జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్యయాదవ్, నాయకులు తిరుపతిరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్లు, పలువురు అధికారులు, పలు పార్టీల నాయకులు, గిరిజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేశంపేటలో..

సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని కేశంపేట మండల కేంద్రంలో నిర్వహించిన ఉత్సవాల్లో ఎంపీపీ రవీందర్‌యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు జమాల్‌ఖాన్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శప్రాయుడు

కడ్తాల్ : గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటం వద్ద గిరిజనులు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల్లో ఆధ్యాత్మికతను పెంపొందించి సన్మార్గంలో నడిపిన గొప్ప వ్యక్తి సేవాలాల్ అని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలో గిరిజన నాయకులు భారీ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆశాజ్యోతి సంత్ సేవాలాల్

కొత్తూరు : గిరిజనులు ఆశాజ్యోతి సంత్ సేవాలాల్ అని కొత్తూరు మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, కౌన్సిలర్ సోమ్లా నాయక్ అన్నారు. సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని కొత్తూరు తండాలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, శ్రీనివాస్, నవీన్‌చారి, గోవింద్‌నాయక్, పెంటయ్య యాదవ్, ఆంజనేయులు, చంద్రు, హనుమంతు, శంకర్, రంజా, బాలు, రాజు, శ్రీను పాల్గొన్నారు.

షాబాద్ : గిరిజనుల అభ్యున్నతికి సేవాలాల్ ఎంతో కృషి చేశారని మద్దూర్ మాజీ సర్పంచ్ పట్లోళ్ల నరేందర్‌రెడ్డి అన్నారు. సమద్దూర్ పంచాయతీలోని రాంసింగ్ తండాలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సేవాలాల్ గిరిజనుల అభ్యున్నతి కోసం చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామ పరిధిలో గల ఎన్నెగడ్డ తండాలో సంతుసేవాలాల్ మహరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఏనగడ్డ తండాలోని సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భద్రూనాయక్, ధావర్యనాయక్, బాబూనాయక్, హరిచందన్, శివ, లక్ష్మణ్, రాములు, రెడ్యానాయక్, శంకర్‌నాయక్, గోపాల్, మోహన్, రవి, హన్మత్, సంతోష్, శివకుమార్, లోక్యానాయక్, మంగ్య, శ్రీనూనాయక్ పాల్గొన్నారు.

కడ్తాల్ : మైసిగండిలో ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజనులు

షాబాద్ : మద్దూర్ రాంసింగ్ తండాలో ఉత్సవాల్లో పాల్గొన్న గిరిజన సంఘం నాయకులు

షాద్‌నగర్ రూరల్ : తండాలో ఊరేగింపు నిర్వహిస్తున్న తండావాసులు

ఆర్టీసీ అభివృద్ధికి సిబ్బంది కష్టపడి పనిచేయాలి

ఉత్తమ ప్రగతి రథచక్ర పురస్కారాలు అందజేస్తున్న డిప్యూటీ ఆర్ఎం జగన్ తదితరులు

ఇబ్రహీంపట్నంరూరల్, ఫిబ్రవరి 15 : ఆర్టీసీ అభివృద్ధికి సిబ్బంది కష్టపడి పనిచేయాలని డిప్యూటీ ఆర్ఎం జగన్ అన్నారు. జనవరి నెలకు సంబంధించిన ప్రగతి రథచక్ర పురస్కారాలను గురువారం ఇబ్రహీంపట్నం డిపోలో డీఎం వెంకటనర్సప్పతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈమీకే తెచ్చిన కండక్టర్లను ఎక్కువ కేఎంపీఎల్ తెచ్చిన డ్రైవర్లను అవార్డు గ్రహీతలను అభినందించారు. మిగతా ఉద్యోగులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మేడారం వెళ్లే బస్సుల కండిషన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఏటీఎం సరస్వతి, ఏ ఈఎం సత్తయ్య, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 15 : అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చైర్ పర్సన్ విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేశామన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యల ను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నా రు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, వై స్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్లు శ్వేత, లక్ష్మమ్మ, వాణి, శ్రీనాథ్, రాధ, సంధ్యారాణి, సంతోశ్, నూర్జహాబేగం, రాములు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

గ్రామ సభలో డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, తదితరులు

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 15: డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అబ్దుల్లాపూర్‌మెట్ డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ అన్నారు. గురువారం గౌరెల్లిలో గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు. దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాలలింగస్వామి, పంచాయతీ కార్యదర్శి శశిధర్‌గౌడ్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరించాలి

మండల కేంద్రంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గౌడ సంఘం నాయకులు

కడ్తాల్, ఫిబ్రవరి 15: గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని గౌడ సంఘం మండలాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాటమయ్య ఆలయం ఆవరణలో, గౌడ సంఘం-2024 క్యాలెండర్‌ను సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని తెలిపారు. గౌడ కులస్తులందరికీ లైసెన్స్‌లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల గౌరవాధ్యక్షుడు యాదయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేశ్‌గౌడ్, గ్రామాధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, సంఘం సభ్యులు శంకరయ్యగౌడ్, కేశవులుగౌడ్, శ్రీరాములుగౌడ్, లింగంగౌడ్, సాయిలుగౌడ్, సుమన్ గౌడ్, మల్లేశ్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, రమేశ్‌గౌడ్, మహేందర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, నర్సింహాగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, జంగయ్య, రాజు పాల్గొన్నారు.

చోరీ నిందితుల రిమాండ్

కొత్తూరు, ఫిబ్రవరి 15: మందారి మైసమ్మ ఆలయంలో చోరీకి పాల్పడ్డ దొంగలను కొత్తూరు పోలీసులు గురువారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. సీఐ నరసింహారావు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. నేషనల్ హైవే 44పై పెట్రోలింగ్ పోలీసులు వెళ్తుండగా.. నేషనల్ హైవేపై ఉన్న ఎంఆర్ఎఫ్ షోరూం వెనుకాల అనుమానంగా కన్పించారు. దీంతో పోలీసులు వారిని విచారించగా.. మందారి మైసమ్మ ఆలయంలో చోరీకి పాల్పడ్డది తామే అని ఒప్పుకున్నారు. ఏ1 నిందితుడు బీహార్ రాష్ట్రానికి చెందిన అమర్‌నాథ్ (21) కొత్తూరు ఐవోసీఎల్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఏ2 నిందితుడు మహారాష్ట్రలోని పూణేకు చెందిన షానిదేవ్ సలూంకే (20), నందిగామ మండల రంగాపూర్‌కు చెందిన మహేందర్ (22) దొంగతనానికి పాల్పడ్డామని ఒప్పుకున్నారు. వీరు దొంగిలించిన డబ్బులు, వస్తువులను రికవరీ చేశామని సీఐ నరసింహారావు తెలిపారు. సమావేశంలో ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ అబ్దుల్లా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కడ్తాల్, ఫిబ్రవరి 15 : మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీడీవో సుజాత అన్నారు. వారం రోజులుగా గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గురువారం కడ్తాల్‌లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు దరి చేరవన్నారు. అలాగే గ్రామంలో తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణపై సభలో చర్చించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, నాయకులు పాల్గొన్నారు.

పార్కు స్థలాలను కాపాడాలి

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 15: మున్సిపల్ పరిధిలోని గ్రామ పంచాయతీ, హెచ్ఎండీఏ లేఅవుట్లలో ఉన్న పార్కు స్థలాలను కాపాడాలని ఫత్తేపూర్ వార్డు కౌన్సిలర్ రాములు, శంకర్‌పల్లి మాజీ ఎంపీటీసీ అశోక్‌కుమార్ అన్నారు. గురువారం పార్కు స్థలాలను కాపాడాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లే అవుట్లలో ఉన్న విలువైన పార్కు స్థలాలను అక్రమార్కులు అమ్ముకుంటున్నారన్నారు. పార్కు స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇబ్రహీంపట్నం తహసీల్దార్‌గా సునీత

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 15 : ఇబ్రహీంపట్నం తహసీల్దార్‌గా సునీత గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ అన్వర్‌ను వేరే జిల్లాకు బదిలీ చేశారు. దీంతో ఆయన స్థానంలో సునీత ఇక్కడికి బదిలీపై వచ్చారు.

షాబాద్ తహసీల్దార్‌గా ఎండీ అన్వర్

షాబాద్, ఫిబ్రవరి 15: షాబాద్ తహసీల్దార్‌గా ఎండీ అన్వర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ చిన్నప్పలనాయుడు సూర్యాపేట జిల్లాలోని ఆర్డీవో కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఇబ్రహీంపట్నంలో పనిచేస్తున్న తహసీల్దార్ ఎండీ అన్వర్ బదిలీపై షాబాద్‌కు వచ్చారు.

ఎంపీడీవోగా శ్రీవాణి

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 15 : అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీడీవోగా శ్రీవాణి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన మమతాబాయి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలానికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండల అభివృద్ధి అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 15 : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఇరిగేషన్ ఏఈ, గ్రామ ప్రత్యేకాధికారి ఫక్రున్నీస్సా అన్నారు. మండల పరిధిలోని నాంచేరు గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేకాధికారి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు అధికారులు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, అంగన్‌వాడీలు భారతి, అండాలు, పుష్పలత, లైన్‌మెన్ వెంకటయ్య, వీవోఏ గ్రూప్ అధ్యక్షురాలు ప్రమీల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టీషర్ట్‌లు పంపిణీ

మంచాల, ఫిబ్రవరి 15: పటేల్‌చెర్వు తండాలో శుక్రవారం నుంచి కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ రాజూనాయక్ సొంత ఖర్చులతో క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా వెంకన్న కల్యాణం

కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఆమనగల్లు, ఫిబ్రవరి 15: మండలలోని శెట్టిపల్లిలో వెలిసిన అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణం గురువారం కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణోత్సవాన్ని మాజీ సర్పంచ్ గోదాదేవి ఆధ్వర్యంలో అర్చకులు నవీన్ శర్మ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు సత్యం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని మాజీ సర్పంచ్ గోదాదేవి సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలు హాజరయ్యారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకొని వాలీబాల్ టోర్నమెంట్‌ను మాజీ సర్పంచ్ గోదాదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాసులు, స్థానికులు జగన్, శ్రీను, జంగయ్య చారీ, కృష్ణప్రసాద్, కృష్ణారావు, చంద్రమౌళి, ప్రసాద్, నర్సింహ పాల్గొన్నారు

ధర్మభిక్షం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

అబ్దుల్లాపూర్‌మెట్ : ధర్మభిక్షం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 15 : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ధర్మభిక్షంగౌడ్ జయంతిని అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో గరువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బొమ్మగాని ప్రభాకర్ గౌడ్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఆందోజు రవీంద్రాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ధర్మభిక్షం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వందలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ప్రజల నాయకుడు దర్మభిక్షం అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటాలు చేసిన మహా నాయకుడన్నారు. కార్యక్రమంలో పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్ నాయక్, నాయకులు తొర్పునూరి ప్రవీణ్‌గౌడ్, కేతరాజు నర్సింహ, దాసరి ప్రసాద్, నారాయణ, పుల్లయ్య, యాదగిరి, నిరంజన్, చందన, శ్రీనివాస్‌సాగర్, నవనీత, దేవమ్మ, లక్ష్మి, కమాండర్స్ వినోద్‌నాయక్, మధు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్టు నాయకుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షంను ఆదర్శంగా తీసుకోవాలని గీత పనివారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు అన్నారు. గురువారం ధర్మభిక్షం 102వ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం చెరువుకట్టపై ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహేశ్‌గౌడ్, శ్రీశైలం, యాదయ్య, నిరంజన్, యాదయ్య, సత్తయ్య, నర్సింహ, శంకర్, రాజు, రాములు తదితరులున్నారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షీటీం బృందం సభ్యులు

గుడ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

షాద్‌నగర్‌రూరల్, ఫ్రిబవరి 15 : ఫరూఖ్‌నగర్ మండలంలోని రాయికల్ ఉన్నత పాఠశాలలో గురువారం గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో విద్యార్థులకు షీటీం బృందం సభ్యులు సూచనలు చేశారు. సమాజంలో జరుగుతున్న ప్రమాదాలపై విద్యార్థినులకు అవగాహన ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో షీటీంకు ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో షీటీం బృందం సభ్యులు గోపాల్‌రెడ్డి, బుచ్చయ్య, కృష్ణయ్య, ప్రహ్లాద్, భార్గవి, రేష్మ, ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు

మొయినాబాద్, ఫిబ్రవరి 15: యువత మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దని ఎంపీడీవో సంధ్య అన్నారు. ఈ నెల 7నుంచి నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా గ్రామసభను నిర్వహించి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంపై సమీక్షించారు. అనంతరం మాదక ద్రవ్యాలను ఉపయోగిస్తే కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. అలాగే హిమాయత్‌నగర్, ముర్తుజాగూడలో వ్యవసాయ అధికారి రాగమ్మ, కేతిరెడ్డిపల్లి, అప్పారెడ్డిగూడలో పశువైద్యాధికారి శ్రీలత, అజీజ్‌నగర్, బాకారంలో తహసీల్దార్ గౌతంకుమార్, మేడిపల్లి, చిన్నమంగళారంలో ఎంఈవో వెంకటయ్య, తోలుకట్టా, ఎతుబార్‌పల్లిలో డీటీ వినోద్, మొయినాబాద్, సురంగల్ ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డిలు గ్రామ సభలు ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాలను వినియోగిస్తే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. చిలుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్, కారోబార్ రాజేశ్, మాజీ ఉపసర్పంచ్‌లు సుధాకర్‌రెడ్డి, ఆంజ్రూ, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు సన్మానం

మంచాల, ఫిబ్రవరి 15: మండల పరిధిలోని చిత్తాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా గురువారం మండల మాజీ ఉపాధ్యక్షుడు దన్నె భాషయ్య ఆ యువకులను సన్మానించి, బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన యువకులు పాల్గొన్నారు.

26 నుంచి డివిజన్‌స్థాయి క్రీడాపోటీలు

షాబాద్, ఫిబ్రవరి 15: పోతుగల్ గ్రామంలో ఈ నెల 26 నుంచి డివిజన్ స్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నర్సింహులు, జాకీర్‌షరీఫ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీసూర్య డెవలపర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ.లక్ష నగదుతో పాటు మెమెంటో, రెండో బహుమతి రూ.50వేల నగదుతో పాటు మెమెంటోలు అందజేయనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న యువకులు క్రీడాపోటీల్లో పాల్గొనాలని సూచించారు.